క్లుప్తంగా

వచ్చే నెల 2న ఏకలవ్య పాఠశాల ప్రారంభం

కారేపల్లి/ఏన్కూరు: కారేపల్లి మండలం రేల కాయలపల్లిలో ఏకలవ్య పాఠశాల భవన నిర్మా ణ పనులను డీపీఓ ఆశాలత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వచ్చే నెల 2న ఏకలవ్య పాఠశాలను కలెక్టర్ ప్రారంభించనున్నందున పనులు త్వర గా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే, ఏన్కూరు మండలంలోని తిమ్మారావుపేట, ఏన్కూరుల్లో శనివారం నిర్వహించిన స్వచ్ఛతా మీ సేవా కార్యక్రమాల్లో డీపీఓ పాల్గొని వీధుల, డ్రెయినేజీల్లో శుభ్రం చేశాక స్థానికు లకు పలు సూచనలు చేశారు. డీఎల్పీఓ రాం బాబు, ఎంపీడీఓ రమేష్, ఎంపీఓలు రవిప్ర సాద్, జీపీఎస్ నారాయణ మాజీ సర్పంచ్ భూక్యా రమణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వితరణ


సాయం అందజేస్తున్న విద్యార్థులు

సత్తుపల్లి: సత్తుపల్లిలోని వాణి విద్యాలయం, వాణి గురుకులం పాఠశాలల ఆధ్వర్యాన ఖమ్మం వరదబాధితుల సహాయార్థం రూ. 50 వేల నగదును ఎమ్మెల్యే రాగమయికి శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెం ట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు లారీ యూనియన్ ఎన్నికలు

సత్తుపల్లి: సత్తుపల్లి లారీ యజమానుల సం ఘం ఎన్నికలు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహి స్తున్నట్లు ఎన్నికల లీగల్ అడ్వైజర్ ఎస్‌కె.అబ్దు ల్‌పాషా, ఎండి.ముకరం హుస్సేన్, పబ్బిరెడ్డి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు వెంటనే ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా 33 ఏళ్ల తర్వాత ఎన్నికలు జరుగుతుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 750 లారీలకు గాను 430 మంది ఓటు హక్కు కల్పించారు.

బ్రహ్మాళ్లకుంటలో కార్డెన్ సెర్చ్

పెనుబల్లి: మండలంలోని బ్రహ్మాళ్లకుంటలో పోలీసులు శనివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహిం చారు. కల్లూరు ఏసీపీ రఘు ఆధ్వర్యాన స్పెషల్ బెటాలియన్ సిబ్బంది, పోలీసులు గ్రామంలోని ఇంటింటా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వీ.ఎం.బంజర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అన్నదానం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీమెట్టాంజనేయ స్వామి ఆలయంలో ఓరుగంటి రామకృష్ణ, మాధవి దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వీరపనేని బాబి, డాక్టర్ కిషోర్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, వల్లభనేని పవన్, ప్రసాద్, అంకమరాజు, మధు, బాలాజీరెడ్డి, ఉన్నారు. అదే విధంగా స్థానిక గీతా మందిరంలో కొత్తూరు నర్సింహారావు, ఉషారాణి జ్ఞాపకార్థం రాజేశ్వరరావు ఆహార పొట్లాలను వితరణగా అందించారు.

పరామర్శ

తల్లాడ: తల్లాడ సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను వాసరావు తల్లి రోశమ్మ ఇటీవల మృతిచెందగా మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామం లో శనివారం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు బాధిత కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. రోశమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పులి సత్య నారాయణ, మహేష్, రవి పాల్గొన్నారు.

ఆటోవాలాలపై చిన్నచూపు

కారేపల్లి: ఆటోవాలాలపై ప్రభుత్వానికి చిన్న చూపు తగదని, ఆటోడ్రైవర్లను పాలక ప్రభు త్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ ఆటోయూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీడ బోయిన మోహన్‌రావు అన్నారు. శనివారం కారేపల్లి క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఏఐటీ యూసీ ఆటో యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపేందర్, బాణోతు రాజేష్, బొమ్మల కృష్ణ, సందీప్, శ్యామ్, గంగ ధర రవి, కృష్ణమూర్తి, శ్రీను పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలు మృతి

కల్లూరు: ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటించు కోవడంతో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని పేరువంచకు చెందిన ఆనంగి కృష్ణమ్మ (72) శుక్రవారం సాయంత్రం స్నానం చేసేందుకు గ్యాస్ స్టౌ నీళ్లు వేడి చేసే క్రమాన ఇంట్లోకి కోతు లు రావడంతో ప్రమాదవశాత్తు చీరకు నిప్పం టుకుంది. ఈ ఘటనలో శరీరం కాలగా కల్లూ రులో చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఆమె మృ తి చెందగా, కుమారుడు లక్ష్మణస్వామి ఫిర్యా దుతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎస్‌కే.షాకీర్ తెలిపారు.

క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే మట్టా రాగమయి
- ముగిసిన జోనల్‌స్థాయి ఆటల పోటీలు


తల్లాడ: పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

కల్లూరు: చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. కల్లూరు మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహింస్తున్న సత్తుపల్లి జోనల్‌స్థాయి ఆటల పోటీలు శనివారం ముగిసాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోపు డుబండి ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్‌కే.సాధిక్ అలీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యా యులు, పీడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది 1250 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీఓ కె.చం ద్రశేఖర్, ఎస్సై ఎస్‌కే.షాకీర్, ఎంఈఓ నివేదిత, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, నాయకులు పసు మర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యం బాబు, నగేష్, నరసింహారావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్సుపాస్ అందజేత

కల్లూరులోని నూతన బస్టాండ్‌లో అర్హులైన దివ్యాం గులకు 50 శాతం రాయితీపై బస్‌పాసులను ఎమ్మెల్యే రాగమయి అందచేశారు. ఏఎంసీ చైర్మెన్ భాగం నీరజాదేవి, ఆళ్లకుంట నరసింహారావు సహ కారంతో బస్‌పాసులు అందించగా వారిని అభినం దించారు. విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనంద్‌ను సన్మానించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ లక్ష్మి, కంచి సామ్సన్, నాయకులు పసుమర్తి చందర్ రావు, భాగం ప్రభాకర్, ఆళ్ళకుంట నరసింహారావు, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి, యనుముల రాము పాల్గొన్నారు.

'ఇంటర్' టర్నింగ్ పాయింట్

పెనుబల్లి: విద్యార్థులకు ఇంటర్ విద్యే టర్నింగ్ పాయింట్ అని, ఇంటర్‌లో ప్రలోభాలకు తలొగ్గకుం డ లక్ష్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆమె హాజరై మాట్లాడారు. కళాశాల సమస్యలు తన దృ ష్టికి వచ్చాయని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ యూషాప్, తహసీల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీఓ అన్నపూర్ణ, అధ్యాపకులు, విద్యా ర్థులు, నాయకులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ ఆర్‌బీ గార్డెన్‌లో శనివారం జరిగిన పోషణ మాసోత్సవాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరై పోషకాహార లోపాలు తగ్గించుటకు పలు సూచనలు చేశారు. తల్లాడ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల సందర్భంగా సాముహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రా సన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ జ్యోతి, ఎంపీడీ చంద్రమౌళి, వైద్యాధికారి రత్న మనోహర్, ఎస్సై బి.కొండల్‌రావు, ఈఓ కృష్ణారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాచమార్గం


మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: రాజీ మార్గమే రాచమార్గమని సత్తు పల్లి 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లిలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమమని, హైకోర్టుకు అప్పీల్ చేసు కునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అనం తరం రాజీపడిన కక్షిదారులకు మొక్కలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్లూరి ఆడమ్స్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ మీరాఖాసీంసాహెబ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వడ్డె లావణ్య, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి బోయినపల్లి రవికుమార్, ఏజీపీ గొర్ల రామచంద్రారెడ్డి, సీఐ కిరణ్, ఎస్సై ప్రతాప్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

'రేబిస్'పై అవగాహన ఉండాలి


చింతకాని: మాట్లాడుతున్న వేణుమనోహర్‌రావు


మధిర: కుక్కకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి


ఏన్కూరు: అవగాహన కల్పిస్తున్న సుబ్బారావు

చింతకాని: ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేసే రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి ఉండాలని పశుసంవ ర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వేణుమనోహర్ రావు అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సంద ర్భంగా మండల పరిధిలోని నాగులవంచ గ్రామం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రేబిస్ వ్యాధిపై శనివారం అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల లో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ బాబు, పశు వైద్యాధికారులు రాంజీ, శ్రీనివాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధిర: రేబిస్ వ్యాధి ప్రమాదకరమైందని, పెంపుడు కుక్కల యజమానులు సకాలంలో టీకాలు ఇప్పిం చాలని పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. రేబిస్ డే సందర్భంగా పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కాలేజీలో వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలల్లో కుక్కలకు టీకాలు వేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మున్సిపా లిటీ హెల్త్ అసిస్టెంట్ రేవతి, ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, అడ్మి నిస్ట్రేషన్ ఆఫీసర్ సాంబశివరావు, బట్టా వెంకట్, వైద్యసిబ్బంది ఎండి.రఫీ అహ్మద్, లక్ష్మణరావు, కిర ణ్, కొండలరావు, రమేష్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఏన్కూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పశుసంవర్ధన శాఖ వారి ఆధ్వర్యంలో రేబిస్‌వ్యాధి నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. వైద్యాధికారి జి.సుబ్బారావు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి


మధిర: నివాళులర్పిస్తున్న నాయకులు


వైరాలో..

మధిర: స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్రీయ విద్యావిధానం కోసం ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడు పల్లి లక్ష్మణ్ అన్నారు. శనివారం భగత్‌సింగ్ జయం తి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏసోబ్, నాయకులు అన్న వరపు అయ్యప్ప, క్రాంతి, సాయి, మణికంఠ, గోపి, మోహన్, నవీన్, నరేంద్ర, అశోక్ పాల్గొన్నారు.

వైరా: దేశంలో నానాటికీ అసమానతలు, నిరు ద్యోగం పెరుగుతున్నా కేంద్రప్రభుత్వం నిరుద్యోగు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని సీపీఎం నాయకుడు బొంతు రాంబాబు విమర్శించారు. వైరాలో భగత్‌సింగ్ చిత్రపటానికి డీవైఎఫ్ఐ ఆధ్వ ర్యాన పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీవై ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నాగుల్ పాషా, నాయకులు చిత్తారు మురళి, నాగేశ్వరరావు, గుమ్మా నర్సింహ రావు, ఎస్.డీ.పాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక


విద్యార్థులతో యాజమాన్యం

వైరా: వైరాలోని టీఎస్ఆర్ఎస్ బాలికల పాఠశా లలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీ ల్లో న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపి కయ్యారని కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమే ష్‌కుమార్ తెలిపారు. ఖో-ఖో అండర్-14విభాగంలో సేతు వెంకట హర్షిత్, భూక్యా లోకేష్, వేమిరెడ్డి సృజన, అండర్-17 విభాగం లో నంద్యాల ఉదయ్ రాంచరణ్, భూక్యా రేవంత్, తెల్లబోయిన యశ్వంత్ ఎంపికైనట్లు వెల్లడించారు. వీరిని కరస్పాండెంట్, డైరెక్టర్ కుర్రా సుమన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫ్లెక్సీ చింపివేశారని పోలీసులకు ఫిర్యాదు

కొణిజర్ల: మండల కేంద్రంలో డిప్యూటీ భట్టి, మంత్రుల ఫొటోలతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించివేయగా, కాంగ్రె స్ నాయకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 27 న కొణిజర్ల అంబేడ్కర్ సెం టర్‌లో ఫ్లెక్సీ ఏర్పాటుచేయగా, శనివారం ఉదయం చించివేసినట్లు నాయకులు గుర్తిం చారు. ఈ మేరకు నాయకులు కె.మోష, పి.ప్ర సాద్, సంసోన్, సుధాకర్, జయరాజు, రామల క్ష్మణుడు, వెంకటరత్నం ఫిర్యాదుతో ఎస్‌ఐ జి.సూరజ్ పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

నలుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన నలుగురిపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామంలోని కన్నెబోయిన ఉపేం దర్‌కు పందిళ్లపల్లిలో కోళ్లఫాం ఉండగా కన్నె బోయిన అంజయ్య, శ్రీనివాస్, సాయికిరణ్, శ్రీను వెళ్లి ఆయనతో గొడవ పడడమే కాక సీసీ కెమె రాలను ధ్వంసం చేసి కొన్ని కోళ్లను వదిలిపెట్టారు. దీంతో రూ.60 వేలు నష్టపోయినట్లు ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు చేశా మని ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

ప్రశస్త్ యాప్‌పై శిక్షణ

వైరా: పాఠశాలల్లోని దివ్యాంగుల వివరాలు నమోదు చేసేందుకు ప్రవేశపెట్టిన ప్రశస్త్ యాప్‌పై వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఒరియంటేషన్ నిర్వహించారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన నిర్వహించిన శిక్షణలో దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు, యాప్‌లో నమో దుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్, హెచ్‌ఎంలు జి.మా ధవరావు, డి.సత్యనారాయణ, ఉద్యోగులు విజయ్, సూరయ్య, పిచ్చయ్య, తాళ్లూరి రవికుమార్, అజిత తదితరులు పాల్గొన్నారు.

కుల నిర్మూలనకు పోరాటం

సత్తుపల్లిటౌన్: జ్యోతిరావుపూలే, సావిత్రిపూలే స్థాపించిన సత్యశోధక సంస్థలు ఏర్పడి 151 సంవ త్సరాలు అయిన సందర్భంగా కుల నిర్మూలనకు పోరాటం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవ నంలో శనివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో కుల, మత విద్వేషాలను బీజేపీ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, రాజ్యాం గాన్ని మార్చి మనువాదాన్ని పెట్టడం కోసం తీవ్ర మైన కృషి చేస్తుందని దీనిని నిలువరించేందుకు ఉద్యమించాలన్నారు. వెంకటేష్, నాగిరెడ్డి, రాఘవు లు, ప్రసాద్, దుర్గా, హనుమంతురావు ఉన్నారు.

విద్యాభివృద్ధి సాధించాలి

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ విద్యాభి వృద్ధిని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు విద్యార్థు లకు సూచించారు. మండల పరిధిలోని చిన్నమం డవ గ్రామంలో ప్రాథమిక విద్యార్థులకు అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఐడీ కార్డులు, టై, బెల్టు లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వరరావు, వసంత, రాంబాబు, సమితి సభ్యులు గుండ్ల రాంబాబు, గుడిది పిచ్చయ్య, నాగేశ్వరరావు, షేక్ జాని, అల్లూరి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం తప్పనిసరి

మధిర: ప్రతీ రోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, మంచి ఆహారపు అలవాట్లు చేసు కోవాలని మాటూరుపేట ప్రభుతాస్పత్రి డాక్టర్ వీర బాబు అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండెజబ్బులపై అవగాహన నిర్వ హించారు. ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాసరావు , ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హార్ట్ డే సందర్భంగా హృదయ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీకాంత్, సీహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ ఫెల్లయ్య, స్టాఫ్‌నర్సు కళావతి, రాజశ్రీ, అమృత రాజు పాల్గొన్నారు.

ఎంఈఓలకు సన్మానం


సత్కరిస్తున్న పాఠశాలల యాజమాన్యాలు

కొణిజర్ల: కొణిజర్ల ఎంఈఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి.అబ్రహాంను మండల ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ బాధ్యులు శనివారం సన్మానించారు. కొణతం ఉమాశంకర్, మాధవరెడ్డి, జె.నరసిం హారావు, జోళీ, యమున, రామారావు ఉన్నారు.


సన్మానిస్తున్న ఎఫర్ట్ సంస్థ సభ్యులు

బోనకల్: ఎంఈఓగా ఇటీవల పదోన్నతి పొందిన దామాల పుల్లయ్యను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినే టర్ సురేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కరుణ, నర్సమ్మ, గురవమ్మ పాల్గొన్నారు.


సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కల్లూరు: ఎంఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన నివేదితను ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం సన్మానించారు. పుల్లారావు, జానీపాష, రవికాంత్, పద్మాకర్, నాగేశ్వరరావు, నాజీ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కారేపల్లి: టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా అన్నవరపు దామోదర్‌రావు, అధ్యక్షులుగా మల్లం హరీష్‌లను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. టీపీటీఎఫ్ మండల సమావేశాన్ని మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మ, టి.వెంగళ రావు, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కమిటీ..

కొణిజర్ల: పీఆర్‌టీయూ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా వి.సంజీవ్‌రెడ్డి, మండలాధ్యక్షుడిగా మేరుగు రమేష్, ప్రధాన కార్యదర్శిగా సూర్యనారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, జయకృష్ణ, కార్యదర్శిగా జగదీష్, మహిళా ఉపాధ్యక్షురాలు సరిత, మహిళా కార్యద ర్శులుగా ఎస్ శైలజ, కె.వెంకట్రావమ్మ, రజనిలను ఎన్నుకున్నారు.

ఓటర్ల జాబితా ప్రచురణ

పెనుబల్లి: పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసిన ఓటర్ల జాబితాను పంచాయతీ కార్యాలయా ల్లో ప్రదర్శించారు. మండల పరిధిలోని 33 పం చాయతీల్లో వార్డుల వారీగా రూపొందించిన జాబితాను ఆయా పంచాయతీ కార్యాలయాల్లో, ముఖ్య కూడళ్లలో ప్రదర్శించారు.

ఉపాధ్యాయుల నిరసన

కారేపల్లి: గురుకుల ఉపాధ్యాయులకు 1వ తారీఖ ఎనే వేతనాలు చెల్లించాలని, ఏకరూప నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు గాంధీనగర్ గ్రామంలో ఉన్న టీటీడబ్ల్యూఆర్‌జేసీ (బాలుర) సిం గరేణి పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సం దర్భంగా జేఏసీ నాయకులు గాలయ్య మాట్లా డుతూ.. మెస్‌చార్జీలు పెంచాలని, ఉపాధ్యాయు లకు బోధనేతర బాధ్యతలను, నైట్ స్టే విధులను తొలగించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఎర్రుపాలెం: మండలంలోని సఖినవీడు గ్రామంలో శనివారం బీజేపీ నాయకులు సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు మాట్లా డుతూ... మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసే దిశగా సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వ హిస్తున్నట్టు చెప్పారు. నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు, రావిరాల అచ్చారావు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్ కార్యక్రమం


ప్రతిజ్ఞ చేయిస్తున్న సీడీపీఓ కనకదుర్గ, సూపర్‌వైజర్ కొప్పుల రజని తదితరులు

సత్తుపల్లిరూరల్: పోషకాహారం తీసుకోవటంతో ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ కన కదుర్గ అన్నారు. సత్తుపల్లి మండలం కిష్టారం సెక్టా ర్‌లో శనివారం పోషణ్‌అభియాన్ కార్యక్రమం నిర్వ హించారు. పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ ప్రసాద్, సూపర్‌వైజర్ కొప్పుల రజిని, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్‌ఓబీ మరమ్మతులకు రూ.70 లక్షలు

మధిర: మధిరలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై గుంతలు పడి వాహనదారులు ఇబ్బం ది పడుతున్న నేపథ్యాన మరమ్మతుల కోసం రూ.70 లక్షల నిధులు మంజూర య్యాయి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో నిధులు మం జూరయ్యాని కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మిర్యాల వెంకటరమణ గుప్తా తెలిపారు. మధిరలోని పార్టీ కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ ఆర్‌ఓబీ మరమ్మతులు రెండు రోజుల్లో మొదల వుతాయని చెప్పారు. అలాగే, మున్సిపాలిటీ పరిధిలోని అండర్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.120 కోట్లు,మండలంలో లింకు రోడ్లకు రూ.320 కోట్ల తోపాటు ఇందిరమ్మ డెయిరీని మంజూరు చేసిన భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, ఆదూరి శీను, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు షేక్ జహంగీర్, బాజీ, బిత్రా ఉద్దండయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, కోటా డేవిడ్ పాల్గొన్నారు

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

చింతకాని: పార్టీ అభివృద్ధికి సీపీఎం శ్రేణులంతా కృషి చేయాలని జిల్లా కార్యద ర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని పాతర్లపాడులో శనివారం పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా కాటబత్తిన వీరబాబును ఎన్నుకున్నారు. నాయకులు సామినేని రామారావు, మడుపల్లి గోపాలరావు, వత్సవాయి జాన కీరాములు, జానకిరామయ్య, వెంకటనర్సయ్య, రవి, యాదగిరి పాల్గొన్నారు.

ఏన్కూరు: ఏజెన్సీ పాంత్రంలో పట్టాదారు పాసుపుస్తకంతో సంబంధం లేకుం డా రైతుభరోసా రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జన్నారంలో పార్టీ సమావేశం శనివారం నిర్వహించారు. సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాములు, ఇటికాల లెనిన్, రేగళ్ల తిరుమలరావు పాల్గొన్నారు.

సాహిత్యం కూడా చదవాలి

తల్లాడ: విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞాన వినోద, సాహిత్య పుస్త కాలు కూడా చదవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కట్టా సత్యప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కుర్నవల్లి జెడ్పీ పాఠశాలకు పుస్తకాలను అందజేశారు. హెచ్‌ఎం ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నివాళి

ఎర్రుపాలెం: మండలంలోని సఖినవీడు, తక్కెళ్లపాడు, పెద్దగోపవరం గ్రామా ల్లో శనివారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మృతిచెందగా వారికి నివాళులర్పించారు. మండల కమిటీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు చావా రామకృష్ణ, నాగేశ్వరరావు, సూరానేని రామకోటేశ్వరరావు, పవన్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, ఇనపనూరి భాస్కర్, భాస్కర్‌రెడ్డి, సగ్గుర్తి కిశోర్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులున్నారు.